- యూపీ ఎన్నికల బరిలో తెలంగాణ మహిళ
- బంగారాన్ని చిమ్ముతున్న అగ్నిపర్వతం
- శిల్పాశెట్టి దంపతుల ఆస్తులు అటాచ్
- ఓటరుకు వీవీప్యాట్ స్లిప్ ఇస్తే నష్టం ఏంది?
- కృత్రిమ పద్ధతులు పర్యావరణానికి ముప్పు

..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



శుక్రవారం FRIDAY 19.4.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 315 ‖ వెల (Price) రూ.6.50 | ఏకాదశి


శుక్రవారం, సూర్యోదయం: 5-57, సూర్యాస్తమయం: 6-33. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం శుక్ల పక్షం తిథి: ఏకాదశి రాత్రి 8-05 వరకు. నక్షత్రం: మఖ ఉదయం 10-56 వరకు. వర్జ్యం: రాత్రి 8-00 నుంచి రాత్రి 9-48 వరకు. రాహుకాలం: ఉదయం 10-39 నుంచి పగలు 12-14 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-28 నుంచి ఉదయం 9-18 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-39 నుంచి పగలు 1-29 వరకు. అమృతకాలం: ఉదయం 8-13 నుంచి ఉదయం 10-01 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




తెలంగాణ భవన్‌లో గురువారం కంటోన్మెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి నివేదితకు బీఫామ్ అందజేస్తున్న పార్టీ అధినేత కేసీఆర్. చిత్రంలో మాజీ మంత్రులు మల్లారెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నేతలు రావుల శ్రీధర్‌రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి



బీఆర్‌ఎస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు బీఫామ్ అందజేస్తున్న అధినేత కేసీఆర్

# టచ్‌లో 25 మంది ఎమ్మెల్యేలు!

## వాళ్లను బీఆర్‌ఎస్‌లోకి తేవాలా అని ఓ కాంగ్రెస్ ముఖ్యనేత అడిగిండు.. ఇప్పుడే వద్దని వారించా

## కాంగ్రెస్‌లో అంతా బీజేపీ పెత్తనమే.. లోక్‌సభ ఎన్నికల తర్వాత మనదే రాజ్యం: కేసీఆర్

- రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత
- ముస్లింలు మనవైపే.. ఎంఐఎం కూడా మనతోనే
- 104 మంది ఉన్న నన్నే బీజేపీ పడగొట్ట చూసింది
- 65 మంది ఎమ్మెల్యేలున్న కాంగ్రెస్‌ను వదుల్తదా?
- రేవంత్‌రెడ్డే బీజేపీలోకి పోయే అవకాశం ఉంది
- బీఎల్ సంతోష్‌కి నోటీసులిస్తే నాపై కక్ష గట్టారు
- అందుకే కవిత అరెస్టు.. అసలు ఆమెపై కేసే లేదు
- మళ్లీ ఉద్యమ కేసీఆర్.. త్వరలో బస్సుయాత్ర
- బీఆర్‌ఎస్ కార్యకర్తల కోసం 10 కోట్ల ఫండ్: కేసీఆర్
- పార్టీ ఎంపీ అభ్యర్థులకు బీ-ఫామ్స్ అందజేత



హైదరాబాద్, ఏప్రిల్ 18 (నమస్తే తెలంగాణ): రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువకాలం మనుగడ సాగించేలా లేదని బీఆర్‌ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అభిప్రాయపడ్డారు. రేవంత్‌రెడ్డి ప్రతిసారీ బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, లోక్‌సభ ఎన్నికల తర్వాత ఆయన బీజేపీలోకి వెళ్లడం ఖాయమని కాంగ్రెస్ ముఖ్యనేత ఒకరు తనతో చెప్పారని పేర్కొన్నారు. ఒకవేళ అదే జరిగితే తాము బీఆర్‌ఎస్, ఎంఐఎంతో కలవాల్సి ఉంటుందని ఆయన అన్నారని వివరించారు. కట్టర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రేవంత్‌తో కలిసి బీజేపీలోకి వెళ్లే అవకాశం లేదని, తనతో 25 మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని, తాను మాత్రం బీఆర్‌ఎస్‌కే మద్దతు ఇస్తానని కాంగ్రెస్ నేత తనతో చెప్పారని కేసీఆర్ పేర్కొన్నారు. గురువారం తెలంగాణ భవన్‌లో పార్టీ లోక్‌సభ అభ్యర్థులు, నియోజకవర్గాల పార్టీ సమన్వయ కర్తలు, ముఖ్య నేతలతో కేసీఆర్ భేటీ అయ్యారు. అభ్యర్థులకు › 2వ పేజీలో

> *దేశానికి, రాష్ట్రానికి బీజేపీ ఏం చేసిందని ఓటు వేయాలి? బీజేపీ ఒక్క మంచి పని చేసిందా.. తెలంగాణకు మెడికల్ కాలేజీలు ఇవ్వలేదు. నవోదయ విద్యాలయాలు ఇవ్వలేదు. ఐటీఐఆర్ ఇవ్వలేదు. ఇచ్చంపల్లి నుంచి నీళ్లు మళ్లించుకుపోతున్నందుకా? కృష్ణా నది మీద ప్రాజెక్ట్‌లను కేఆర్‌ఎంబీకి అప్పగించినందుకా? రైతుల మోటర్లకు మీటర్లు పెట్టుమన్నందుకా? ఎందుకు బీజేపీకి ఓటెయ్యాలి..?* - **కేసీఆర్**


**రాష్ట్రంలో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం › 8 ‖ లోక్‌సభ ఎన్నికల తొలిదశ పోలింగ్ నేడే › 7**


### బీజేపీ టచ్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే!

**ఆయన మాజీ ఎంపీ కూడా**

- పోలింగ్‌కు ముందు ఈడీ తాఖీదు
- తప్పించుకునేందుకు బీజేపీతో చర్చ
- అసోం సీఎం ద్వారా రాజీ యత్నాలు
- పత్రికల్లో కథనాలు.. జోరుగా చర్చ

› 5

### ఓటుకు నోటు కేసు డెడ్‌లైన్ జూలై 24



- వాయిదా కోరిన తెలంగాణ ప్రభుత్వం
- ఇదే చివరి అవకాశమన్న సుప్రీంకోర్టు

› 3


# తమిళనాడు కోసం తెలంగాణ పణం

## ఇచ్చంపల్లి వెనుక భారీ పన్నాగం

## సమ్మక్క బరాజ్‌ను బలిపెట్టే యత్నం

## మేడిగడ్డను వరదకు వదిలేసే కుట్ర

## రివర్‌లింక్ పేరుతో బీజేపీ నాటకం




- అందుకే మేడిగడ్డ మరమ్మతు జాప్యం
- ఛత్తీస్‌గఢ్ బీజేపీ సర్కార్ తానతందాన
- సమ్మక్క బరాజ్ ఎన్వోసీకి కొత్త పేచీ
- నేడు ఎన్‌డబ్ల్యూడీఏ టాస్క్‌ఫోర్స్ భేటీ
- ఇచ్చంపల్లి ఆనకట్ట ఎత్తుపెంచుదాం
- మేడిగడ్డ బరాజ్‌తో అవసరమే ఉండదు
- మీటింగ్ మినిట్స్‌లో సరికొత్త ప్రతిపాదన

(మ్యాకం రవికుమార్)

హైదరాబాద్, ఏప్రిల్ 18 (నమస్తే తెలంగాణ): తమిళనాడులో స్వీయ రాజకీయ ప్రయోజనాల కోసం తెలంగాణ ప్రయోజనాలను బలిపెట్టేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సిద్ధమవుతున్నది. ఆ కుట్రలకు పొరుగు రాష్ట్రం ఛత్తీస్‌గఢ్‌లోని బీజేపీ సర్కారు వంతపాడుతున్నది. కేంద్రం అనుసరిస్తున్న విధానాలు, ఛత్తీస్‌గఢ్ పెడుతున్న పేచీలు ఇందుకు నిదర్శనం. 'గోదావరి-కావేరి నదుల అనుసంధానం ప్రాజెక్టులో భాగంగా ఇచ్చంపల్లి వద్ద మరో బరాజ్‌ను నిర్మించడం సాధ్యం కాదు. అదే జరిగితే తెలంగాణ ఇప్పటికే ఇచ్చంపల్లి ఎగువన నిర్మించిన లక్ష్మీబరాజ్, దిగువన నిర్మించిన సమ్మక్కసాగర్‌పై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నది. కాబట్టి, ఈ ప్రాజెక్టును ఇచ్చంపల్లి నుంచి చేపట్టేందుకు ఏమాత్రం ఒప్పుకోం' ఇదీ గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం కేంద్రానికి స్పష్టంచేసింది. దీంతో ఆ రెండు వాదనలను బలహీనపరిచి, తమిళనాడుకు గోదావరి జలాలను తన్నుకుపోయేందుకు ప్రతిపాదిత ఇచ్చంపల్లి బరాజ్ నిర్మాణానికి ఉన్న అడ్డంకులను తొలగించుకునేందుకు తెర వెనుక కుట్రలకు బీజేపీ పూనుకుంటున్నది. దక్షిణ భారత్‌లో పాగా వేసేందుకు › 5వ పేజీలో

# 'ఇచ్చంపల్లి' బీజేపీ కుట్ర

**ఇతర రాష్ట్రాల్లో ఓట్ల కోసం మన నోట్లో మట్టి.. కర్ణాటక, తమిళనాడుకు తరలించే యత్నం**

**1974లో బచావత్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పునకు తూట్లు: బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కేసీఆర్** › 2

### మాడ్గులపల్లి.. మాడు పల్గింది

- 45.2 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రత
- రికార్డుస్థాయిలో ఎండలు
- వడగాడ్పులతో ఉక్కిరి బిక్కిరి
- 4 నుంచి 6 డిగ్రీలు పెరిగిన గరిష్ఠ ఉష్ణోగ్రతలు

› 2

### జైల్లోనే కేజ్రీవాల్ హత్యకు కుట్ర!

- ఇంటి భోజనం వద్దంటున్నారు
- ఇన్సులిన్ ఇవ్వనివ్వట్లేదు
- మంత్రి ఆతిశీ ఆరోపణలు
- కేజ్రీ స్వీట్లు తింటున్నారు: ఈడీ

› 7



### ఇంకెన్ని రోజులైతదో

నాలుగెకరాలు కౌలుకు తీసుకున్నం. ఉగాదికి వారం రోజుల ముందుగాల్నే సెంటర్‌కు తెచ్చి వడ్లు ఎండబోసినం. మాయిశ్చర్ లేదని సార్లు గోసపుచ్చుకుంటుండ్రు. పొద్దుగాలత్తే పొద్దుగూకే దాక వడ్లను ఎండబోసుకుంటున్నం. తెల్లందాక కావలి లేకపోవడంతో వడ్లను ఎత్తుకుపోయేటోడు ఎత్తుక పోతడు. ఇగ వానొత్తే ఆ దేవుడికే మొక్కాలే. యాభై మంది రైతులం ఎండబోత్తే ఇద్దరియి జోకిండ్రు. మాలైనొచ్చే సరికి ఇంకెన్ని రోజులైతదో.

*- గంగుల ఎల్లయ్య, సత్తవ్వ పెద్దూరు (సిరిసిల్ల)*

# కాగితాలపైనే కేంద్రాలు

## ప్రారంభించినా కొనుగోళ్లు సున్నా.. సగం కేంద్రాల్లో ఇదే పరిస్థితి

- ప్రచారంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు
- ఎన్నికల విధుల్లో నిమగ్నమైన అధికారులు
- విసుగెత్తి తెగనమ్ముకుంటున్న రైతులు
- తక్కువ ధరకు కొంటున్న వ్యాపారులు
- క్వింటాల్‌కు రూ.400 నష్టపోతున్న రైతులు
- అన్నదాతలను వణికిస్తున్న అకాలవానలు

కరీంనగర్, ఏప్రిల్ 18 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : మొన్నటిదాకా నీళ్లు లేక పంటలు ఎండితే.. అరకొరగా వచ్చిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి అన్నదాతలు అరిగోస పడాల్సి వస్తున్నది. ఓ వైపు అకాల వానలు భయపెడుతుండగా.. ధాన్యం రైతు దైన్యస్థితిని ఎదుర్కోవాల్సి వస్తున్నది. ధాన్యం కొనుగోలు కేంద్రాలు భారీగా ప్రారంభించామని కాగితాలపై లెక్కలు చూపుతున్నా.. వాస్తవ పరిస్థితి పూర్తి భిన్నంగా ఉన్నది.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని జగిత్యాల, కరీంనగర్, రాజన్నసిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల్లో కలిపి ఈ సీజన్‌లో 1,331 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఈనెల 8 నాటికే 1,283 కేంద్రాలు ప్రారంభించినట్టుగా ప్రకటించారు. ఇందులో జగిత్యాల జిల్లాలో 418, కరీంనగర్‌లో 341, రాజన్నసిరిసిల్ల జిల్లాలో 259, పెద్దపల్లి జిల్లాలో 313 కేంద్రాలు ప్రారంభమైనట్టు అధికార › 3వ పేజీలో

### ప్రిన్సిపాళ్ల కక్కుర్తి.. పిల్లల ప్రాణం మీదికి!

**సోషల్ వెల్ఫేర్ గురుకులాల్లో వరుస ఘటనలు**

- 4 నెలల కిందటే ముధోల్ గురుకుల కాలేజీలో అస్వస్థతకు గురైన 76 మంది విద్యార్థులు
- నాణ్యత ప్రమాణాలు, పరిశుభ్రత లేనందునే.. విచారణ కమిటీ వెల్లడించిన వాస్తవాలు ఇవీ
- అయినా మేల్కొనని సొసైటీ ఉన్నతాధికారులు.. షోకాజ్ మెమోలు తప్ప బాధ్యులపై చర్యల్లేవ్
- అధికారుల మామూళ్ల దందాలు, ఉదాసీనత.. ఫలితమే భువనగిరి ఉదంతం

› 8





